ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రతిపక్షాలకు సభలో చర్చలు జరపడం ఇష్టం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే వాకౌట్‌లకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి జేపీ నడ్డా విమర్శించారు.

2. **CISF** ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

3. హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణాను అడ్డుకోవాలని చూస్తే ఇరాన్‌పై సైనిక చర్య తీవ్రతరం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.

4. దేశవ్యాప్తంగా ఎండల తీవ్రతతో పాటు పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

--------------------------------

**RAJYA SABHA**

రాజ్యసభ సమావేశాలు ప్రారంభమైన కొద్దిసేపటికి తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియన్, పశ్చిమ బెంగాల్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశంపై తక్షణ చర్చకు పట్టుబట్టారు. అలాగే ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే దేశంలో ఎన్నికల సంస్కరణలపై సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాల మధ్య సభలో గందరగోళం నెలకొనడంతో, సభ నుండి వాకౌట్ చేశారు. దీనిపై కేంద్ర మంత్రి జె.పి. నడ్డా స్పందిస్తూ.. ఎన్నికల సంస్కరణలపై ఇప్పటికే చర్చలు జరిగినప్పటికీ, మళ్ళీ SIR

అంశాన్ని లేవనెత్తడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, ప్రతిపక్షాలకు సభలో అర్థవంతమైన చర్చలు జరపడం ఇష్టం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే పదేపదే వాకౌట్‌లకు పాల్పడుతున్నారని నడ్డా విమర్శించారు.

**NSD**

**------------------------**

**PM-CISF RAISING DAY**

**CISF** ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆ దళ సిబ్బందికీ శుభాకాంక్షలు తెలిపారు. వారి ధైర్యసాహసాలకు, క్రమశిక్షణకు, విధి పట్ల వారికున్న అచంచలమైన భక్తికి దేశం సెల్యూట్ చేస్తోందని ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాలను రక్షించడంలో CISF కీలక పాత్ర పోషిస్తోందని , విధి పట్ల వారి నిబద్ధత దేశ భద్రతకు , పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని సామాజిక మద్యమ వేదికగా మోదీ పేర్కొన్నారు.

వారి అంకితభావం నిజమైన దేశభక్తికి, వృత్తిపరమైన నిబద్ధతకు నిదర్శనమని సోషల్ మీడియా వేదికగా అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

**------------------------**

**PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు కేరళ, తమిళనాడులలో పర్యటిస్తారు. కేరళలోని ఎర్నాకుళంలో 10 వేల 800 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంబించి జాతికి అంకితం చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. తర్వాత తమిళనాడులోని తిరుచిరాపల్లిలో 5 వేల 650 కోట్ల రూపాయల విలువైన పలు

అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

**------------------------**

**PIB FACT CHECK - S JAISHANKAR**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేరిట సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న ఒక వీడియో నకిలీదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇజ్రాయెల్‌ను వేధించే ముస్లిం దేశాలను భారత్ సహించబోదని, భారత్ అభ్యర్థనపై ఇజ్రాయెల్ తాలిబన్లకు 3 బిలియన్ డాలర్లు ఇచ్చిందని ఆ వీడియోలో తప్పుడు ప్రచారం చేశారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ దీనిని పరిశీలించి, అది **కృత్రిమ మేధ** ద్వారా సృష్టించిన నకిలీ వీడియో అని తేల్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని సృష్టించారని, విదేశాంగ మంత్రి అలాంటి వ్యాఖ్యలు ఏవీ చేయలేదని ప్రభుత్వం వివరించింది.

**NSD**

**------------------------**

**GOVT-LPG**

గృహ వినియోగం కోసం LPG ఉత్పత్తి పెంచాలని చమురు సంస్థలను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆదేశించింది. గ్యాస్ సిలిండర్ల నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు బుకింగ్ ల మధ్య 25 రోజుల విరామ నిబంధనను అమలులోకి తెచ్చింది. దేశీయ అవసరాలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని సోషల్ మీడియా వేదికగా ఆ శాఖ స్పష్టం చేసింది. దిగుమతి చేసుకున్న LPG నుండి ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి ముఖ్యమైన రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది. రెస్టారెంట్లు, హోటళ్ళు , ఇతర పరిశ్రమలకు LPG సరఫరా కోసం సమీక్షించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీల ముగ్గురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**VAISHNAW- WEBINAR**

దేశ సంస్కృతి, స్థానిక ఉత్పత్తులను ప్రపంచానికి చాటడంలో క్రియేటర్ ఎకానమీ కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బడ్జెట్ అనంతర వెబినార్ - సబ్కా సాత్, సబ్కా వికాస్ - ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం అనే కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... సాంకేతికత సాయంతో మీడియా, వినోద రంగాల్లో భారత్ గ్లోబల్ లీడర్ గా ఎదుగుతోందని, క్రియేటర్లకు చేయూతనిచ్చే WAVES ప్లాట్‌ఫామ్ ద్వారా ఒక వెయ్యి కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని తెలిపారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ మొదటి క్యాంపస్ ముంబైలో స్థాపిస్తామని దేశంలోని యువత సరైన విద్యను అభ్యసించేందుకు, నిపుణులుగా మారేందుకు సహాయపడుతుందని మంత్రి అన్నారు. ఇన్స్టిట్యూట్ తాత్కాలిక క్యాంపస్ ఇప్పటికే పనిచేస్తోందని, ఈ క్యాంపస్ సౌకర్యాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవిగా ఉంటాయన్నారు.

**S/B – ASHWINI VAISHNAV**

**NSD**

------------------------

**CHENNAI-HOTELS ASSOCIATION**

చెన్నై నగరంలో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరత తీవ్రం కావడంతో ఆహార పరిశ్రమను కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తక్షణమే జోక్యం చేసుకోవాలని చెన్నై హోటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రవి, ప్రధానమంత్రితో పాటు పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఈ మేరకు లేఖ రాశారు.

ఆహార పరిశ్రమకు గ్యాస్ సరఫరా అత్యంత కీలకమని, కాబట్టి కమర్షియల్ సిలిండర్లను అవసరమైన వస్తువుల జాబితా లో చేర్చాలని కోరారు. ఈ కొరత వల్ల ఐటీ రంగానికి చెందిన

క్యాంటీన్లు, కళాశాలలు, పర్యాటక రంగం, వివాహ వేడుకలు వంటి కార్యక్రమాలు నిర్వహించే వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార పరిశ్రమ మనుగడ సాగించాలంటే ఈ సరఫరా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు.

**NSD**

-------------------------

**WB-ECI**

పశ్చిమ బెంగాల్ లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం కోల్‌కతాలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని బృందం రాష్ట్ర సీఈఓ, పోలీసు నోడల్ అధికారులు, సీఎస్, డీజీపీలతో భేటీ అయి ఏర్పాట్లను పరిశీలించింది. రాజకీయ పార్టీల నుండి సలహాలను స్వీకరించిన కమిషన్, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు ఉండకూడదని స్పష్టం చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉద్దేశమని పేర్కొంది. ప్రస్తుతం ఫారమ్ 6/7/8 ద్వారా ఓటర్ల మార్పులు, చేర్పుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఈసీ వెల్లడించింది.

**NSD**

-------------------------

**NEPAL COUNTING**

నేపాల్‌లో ఓట్ల లెక్కింపు పూర్తయింది. 165 స్థానాలకు రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ 125 సీట్లు, నేపాలీ కాంగ్రెస్ 18 సీట్లు, యూఎంఎల్ 10 సీట్లు, ఎన్సీపీ 8 సీట్లు, శ్రమ సంస్కృతి పార్టీ 3 సీట్లు స్వతంత్ర అభ్యర్థి 1 సీటు గెలుచుకున్నారు.ఓట్ల లెక్కింపు ముగిసిన తర్వాత, ఎన్నికల కమిషన్ తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. నివేదిక అందిన 30 రోజుల్లోపు రాష్ట్రపతి ప్రతినిధుల సభ ఏర్పాటు చేస్తారు. సభ ప్రారంభమైన తర్వాత, సభలోని ఎన్నికైన సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో మెజారిటీ ఉన్న పార్లమెంటరీ పార్టీ

నాయకుడిని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమిస్తారు. మార్చి 5న జరిగిన ఎన్నికల్లో RSP అతిపెద్ద పార్టీగా అవతరించినందున, ఆ పార్టీ తన పార్లమెంటరీ పార్టీ నాయకుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రచార సమయంలో, బాలేంద్ర షాను ప్రధానమంత్రిని చేస్తామని RSP ఓటర్లకు హామీ ఇచ్చింది. అదే హామీకి ఆ పార్టీ కట్టుబడి ఉంటే, బాలేంద్ర షా నేపాల్‌కే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టిస్తారు.

**NSD**

------------------------

**SL-FUEL PRICES**

శ్రీలంక దేశవ్యాప్తంగా రిటైల్ ఇంధన ధరలు పెరిగాయి . ప్రభుత్వ రంగ సంస్థ సిలోన్ పెట్రోలియం కార్పొరేషన్ సవరించిన ఇంధన ధరలు ఈ రోజు నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. దేశ ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించే ప్రయత్నాల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలతో అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో అనిశ్చితి ఏర్పడింది. దీనివల్ల క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 100 అమెరికన్ డాలర్ల పైకి చేరాయి. దిగుమతి ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు  శ్రీలంకతో పాటు పలు ఇతర దేశాలు ధరలను పెంచుతున్నాయి.

**NSD**

------------------------

**DAY-TRUMP IRAN**

హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణాను అడ్డుకోవాలని చూస్తే ఇరాన్‌పై సైనిక చర్య మరింత తీవ్రతరం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా దళాలు ఇప్పటికే ఇరాన్ వైమానిక , నౌకాదళాలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని పేర్కొన్నారు. మొదట అనుకున్న నాలుగు వారాల గడువు కంటే ముందే  యుద్ధం ముగిసే అవకాశం ఉందన్నారు.  మరోవైపు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దీనిపై దీటుగా స్పందించారు. అమెరికా , ఇజ్రాయెల్ దాడులు ఇలాగే కొనసాగితే, ఈ ప్రాంతం నుండి ఒక్క లీటరు చమురు కూడా

బయటకు వెళ్లకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. యుద్ధం ఎప్పుడు ముగియాలనేది తామే నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

**NSD**

**------------------------**

**SEBI Chairman**

పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్న పెట్టుబడిదారులు ఆందోళన చెందవద్దని సెబీ ఛైర్మన్ **తుహిన్ కాంత పాండే** అన్నారు. ముంబైలో జరిగిన 'నిఫ్టీ 50' 30 ఏళ్ల వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.... ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ అంతర్జాతీయ పరిణామాలు భారత మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు.

**NSD**

**------------------------**

**MORN IMD-WEATHER**

దేశవ్యాప్తంగా ఎండల తీవ్రతతో పాటు పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, విదర్భతో పాటు కొంకణ్, గోవా ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతాల్లో రోజంతా ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉంటుందని తెలియజేసింది. లడఖ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లో భారీ వర్షాలు, బీహార్, జార్ఖండ్, కేరళ రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఈశాన్య రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

**------------------------**

**DAY-TRUMP IRAN**

US President Donald Trump has threatened to escalate military action against Iran, if Tehran attempts to block oil shipments through the Strait of Hormuz, while at the same time predicting the conflict could end sooner than expected. Speaking at a news conference, Mr Trump said American forces had already inflicted serious damage on Iran's air force and navy, and suggested the war could conclude well within the initial four-week timeframe he had outlined.Iran's Revolutionary Guards responded swiftly, warning they would not allow, in their words, 'one litre of oil' to leave the region, if US and Israeli strikes continue. A Guards spokesperson declared that it is Iran, not Washington, that will determine when the war ends. We have a report from our West Asia correspondent:

**(V/C- VINOD)**

***Tense exchanges between the U.S. president and the Iranian regime fuelled market volatility , driving wild swings in global energy prices. Brent crude futures spiked nearly 29 percent during the session, brushing 120 dollars a barrel, before pulling back but still logging their strongest close since 2022. In short prices have eased from the peak but have not fully reversed; they are still elevated by historical standards and compared with levels just a few weeks ago.Trump says he spoke directly with Russian President Vladimir Putin, announcing Washington will waive some oil-related sanctions on select countries to ease the supply crunch. Other measures under discussion include additional releases from U.S. strategic reserves and possible curbs on American crude exports. This is VINOD KUMAR FOR WORLD NEWS FOR DUBAI.***

**VINOD KUMAR/DUBAI/MAIL/0854 HRS.**

**MK :: JAIRAJ MP-II 10.03.2026**

**NEPAL COUNTING**

In Nepal, counting for 165 seats under the first-past-the-post system is complete, and counting for Proportional representation is underway.

Under the first-past-the-post system, the Rastriya Swatantra Party has won in 125 constituencies, Nepali Congress won 18 seats, UML has 10 seats and NCP has won 8 seats. RPP has won 1 seat, Shram Sanskriti Party

has won 3 seats and an independent candidate has won 1 seat.

The Election Commission had completed the counting of nearly 90 percent of the votes cast under the proportional representation system. So far, 6 political parties have crossed the PR threshold, with the RSP leading by significant margin. Any party must cross the PR threshold which is by securing 3 % of the valid votes. A total of 10,977,711 votes were cast under the PR system and 316,158 votes were required to cross the PR threshold.

Now EC has to present the Election report to the President. The president then shall call the new session of House of Representaive within 30 days. After the House of Representatives session convenes, the senior most member of the House, will administer the oath of office and secrecy to all the elected members. According to Article 76(1) of constitution, the president shall appoint the leader of the parliamentary party that commands majority in the House of Representatives as the Prime Minister and the council of Ministers shall be constituted under his or her chairmanship.

As RSP is the largest winner in march 5 elections, RSP has to choose its Parliamentary Party leader. During election campaigning, RSP had gained votes promising Prime Ministership to Balendra Shah. If RSP continues to keep its promise, Balendra Shah would become the youngest PM of Nepal.

**SWETA SINGH/KATHMANDU/MAIL/0829HRS**

**SUDHA DP-I 10.03.2026**

**SUDHA : SAPNA DP-II 10.03.2026**

**SL-FUEL PRICES**

Retail fuel prices in Sri Lanka have increased after a revision by the state-owned Ceylon Petroleum Corporation came into effect today.

The new pricing structure has brought the cost up by about 7-8per cent or at least 24 Rupees per liter across the board. The revision applies across the island through Ceypetco and all other filling stations and reflects continuing adjustments to energy pricing as authorities work to stabilise the country's finances.

The price revision comes amid heightened volatility in global oil markets linked to the ongoing tensions in the Middle East. The uncertainty has pushed international crude prices sharply higher, with benchmarks climbing above 100 US dollars per barrel in recent days, prompting several

oil-importing countries including Sri Lanka to adjust domestic fuel prices to reflect rising import costs.

Sri Lanka faced a severe economic crisis in 2022 that led to acute fuel shortages, long queues at petrol stations and widespread disruptions, eventually prompting economic reforms backed by the International Monetary Fund.

**<><>DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1013 HRS.**

**SUDHA DP-I 10.03.2026**

**PM-CISF RAISING DAY**

Prime Minister Narendra Modi today conveyed greetings to all personnel of the Central Industrial Security Force on their Raising Day. In a social media post, the Prime Minister said CISF plays a vital role in safeguarding critical infrastructure across the nation. Mr Modi added, their unwavering commitment to duty contributes greatly to India’s security and progress.

**<><>BHANU/RISHU/1019**

**TRIPTI DP-I 10.03.2026**

**VP - CISF RAISING DAY**

Vice President C P Radhalkrishnan has conveyed greetings to all personnel of the Central Industrial Security Force (CISF) on their Raising Day today. In a social media post, the Vice President said, CISF’s dedication, professionalism and unwavering commitment to safeguarding the nation's critical infrastructure and public institutions are truly commendable. He added that the nation salutes their courage, discipline and steadfast devotion to duty.

**<><>SAKLEN/NITIKA/1053**

**MK MP-I 10.03.2026**

**MORN IMD-WEATHER**

The India Meteorological Department has forecast heatwave to severe heatwave conditions over Himachal Pradesh today. Heat wave conditions are expected over Gujarat, Konkan, Goa, Vidarbha, and Rajasthan. Madhya Maharashtra and Marathwada will experience hot and humid weather throughout the day. Furthermore, the weather agency has predicted heavy rainfall over Ladakh and Jammu and Kashmir. Thunderstorm and lightning conditions will also prevail over Bihar, Jharkhand, Kerala, Mahe, Gangetic West Bengal, Sub Himalayan West Bengal, Sikkim and Northeastern states.

**<><>RISHU/0711HRS**

**SUDHA DP-I 10.03.2026**

**SHAH-CISF RAISING DAY**

Home Minister Amit Shah today extended greetings to personnel of Central Industrial Security Force, CISF on its Raising Day. In a social media post, Mr Shah said their dedication reflects true spirit of patriotism and professionalism. The Minister also paid tributes to martyrs who made supreme sacrifice for the country.

**<><>VISHNU/RISHU/0926**

**TRIPTI : SAPNA DP-I 10.03.2026**

**WB-ECI**

The Election Commission of India has held poll preparedness meeting with the state Chief Electoral Officer CEO, nodal officer of the state police and central reserve police forced in Kolkata this morning. The Commission is now holding a meeting with the Chief Secretary, DGP and other senior officers of the government of West Bengal which will be followed by interaction with the Booth Level Officers and a press conference.

The full bench of the ECI including the Chief Election Commissioner Gyanesh Kumar arrived in Kolkata on Sunday evening to review poll preparedness ahead of Assembly Elections in West Bengal. Yesterday, the

full bench of the Commission held meetings with recognized national and state political parties to gather suggestions for the electoral process.

The Commission made it clear that the objective of the Special Intensive Revision (SIR) is to ensure that no eligible voter be left out, while no ineligible person included in the voter list. Commission also informed, the necessary procedure under the Form 6/7/8 for voter's inclusion, deletion and changes is going on.

**CB/ KALYAN LAHA/KOLKATA/MAIL/1122**

**<><>**

Amid heightened volatility in the financial markets due to the ongoing West Asia conflict, SEBI Chairman Tuhin Kanta Pandey has urged investors to remain calm. Addressing an event to celebrate 30 years of NIFTY 50 in Mumbai last evening, Mr. Pandey said India's domestic fundamentals have continued to remain strong and provide resilience amid such uncertainties. Stating that global markets are currently experiencing turbulence as the war in West Asia has disrupted key shipping routes and triggered oil and gas supply shocks, leading to supply and demand-side disruptions, Mr. Pandey said India too is deeply impacted by such developments.

**<><><>**

**TRIPTI DP-I**
**10.03.2026**

**PIB FACT CHECK - S JAISHANKAR**

The government has debunked a video circulating on social media claiming that External Affairs Minister Dr S Jaishankar said the nation would not tolerate Muslim countries harassing Israel. The video also claims that Israel recently granted 3 billion dollars to the Afghan Taliban at India's request. The Fact Check Unit of the Press Information Bureau informed that the claim is fake and the viral video is AI Generated to mislead the public. It added that no such statement was made by External Affairs Minister.

**<><>SAKLEN/NITIKA/1122**

**TRIPTI : SAPNA DP-I 10.03.2026**
**CHENNAI-HOTELS ASSOCIATION**

The Chennai Hotels Association has appealed to Prime Minister to intervene in the supply of commercial LPG cylinders needed for the food industry. In a letter to Prime Minister Narendra Modi and Petroleum Minister Hardeep Singh Puri, the President of the Association, M. Ravi has pointed out that the supply of commercial LPG cylinders should be taken in the essential supply list as there has been a shortage of the supply in the city of Chennai. Listing out that IT industry, colleges, tourism, travellers and banquets for weddings and conferences are the main customers who are likely to bear the brunt, Mr Ravi appealed to Prime Minister to address the issue immediately.

**<><>JOY/CHENNAI/MAIL/1051**

**SUDHA : SAPNA DPP 10.03.2026**

**RAJYA SABHA**

The Rajya Sabha today began its proceedings with the Union Ministers tabling the reports of various Ministries and departments. Members of the House also tabled the reports of the parliamentary committees in the House. During Zero Hour, TMC MP Derek O'Brien demanded the discussion on Special Intensive Revision SIR carried out by the Election Commission in various states including West Bengal.The Leader of Opposition Mallikarjun Kharge also demanded debate on electoral reforms in the House. Amid slogreeing the opposition walked out of the House. Responding to their demands, Leader of House JP Nadda criticized it and said that the Opposition does not want actual debate inside the House. He also condemned the Opposition for raising SIR inside the House even after the discussion on electoral reforms already happened. Mr Nadda said the Opposition has walked out again and does not want any discussion in the House.

**<><>SANJEEV/1139/HRS**